# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్ర పాఠకులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. సంఘమిత్ర పత్రికను ఒక పూర్తి సంవత్సరము వెలువరించలేకపోయాము. సంఘమిత్రను తిరిగి ప్రారంభించుమని ఈ-మెయిలు ద్వారా, ఉత్తరములద్వారా, ఫోనుద్వారా అందిన ప్రోత్సాహము సంఘమిత్రకు క్రొత్త జీవితాన్ని ప్రసాదించింది. మీరు హర్షించే శీర్షికలతో సంఘమిత్రను ప్రచురించడానికి మా శక్తి మేరకు ప్రయత్నం చేసాము.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర శీర్షికలకు సరియైన సమాధానములు పంపినవారికి బహుమతిని ఇవ్వడము కొనసాగిస్తున్నాము. కొంతమంది స్నేహితులు దీనికొఱకు ధనరూపేణగాని, వస్తురూపేణగాని బహుమతులను అందజేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసారు. సమాధానములు పంపడం విషయములో ఇక మీదే ఆలస్యం.

జనవరి 2010 (సంక్రాంతి) సంచికలోని విజేతల పేర్లు ఇందులో ప్రచురించడం జరిగింది. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు జూన్ 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన చిరునామాకు పంపగలరు. మీ మిత్రులకు సంఘమిత్ర గురించి తెలియజేయండి. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

మన పెద్దలు చెప్పినట్లు 'విజ్ఞానము, ధనము మరియు ఆనందము పంచినకొద్దీ పెరుగుతాయి.' కావున నలుగురికి ఉపయోగపడుతుందని అనుకునే ఏ విషయము పైన అయినా శీర్షికలను పంపండి. దానిని ఎలా ప్రచురించాలో అది మేము చూసుకుంటాం. మీ రచనలను గాని, వివిధ శీర్షికలను గాని susri@sanghamitra.org <mailto:susri@sanghamitra.org> కి పంపండి.

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **జూన్ 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
1620 Strecker Ridge Ct.,
Wildwood
MO 63011.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com